# తహసిల్దార్ కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట తహశీల్దార్ కార్యాలయంని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాయబ్ తాహశీల్దార్, సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పై సమావేశం నిర్వహించారు. ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో మిగతా 2లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 23, మార్చి 2025 పేజీలు - 8

### మే 7 నుండి 31 వరకు హైదరాబాదులో

# మిస్ వరల్డ్ పోటీలు...

## 140 దేశాల నుండి ప్రపంచ సుందరీలు పోటీలో పాల్గొంటారు

### రాష్ట్ర పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి





***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

ఈ సంవత్సరం మే నెలలో హైదరాబాదులో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు బుద్ధవనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పర్యటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఇందుకుగాను బుద్ధవనంలో అవసరమైన ఏర్పాట్ల నిమిత్తం శనివారం ఆయన నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మేలో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన పోటీదారులు ధ్యానం నిమిత్తం బుద్ధ వనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఇక్కడ ఏర్పాట్ల నిమిత్తం సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వారు బుద్ధవనం తోపాటు, విజయ విహార్, నాగార్జునసాగర్ డ్యాంను సందర్శించే అవకాశం ఉందని అన్నారు. వివిధ దేశాల నుండి వచ్చిన వారందరికీ బుద్ధవనాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా, ధ్యాన కేంద్రంగా చూపించడం తోపాటు, ప్రపంచవ్యాప్తంగా బుద్ధవనం పేరు, ప్రతిష్టలు చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొని ఇక్కడికి సందర్శనకు వచ్చే మిగతా 2లో



# కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క హామీ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కార్మికులకు హామీ ఇచ్చింది. జాతీయ ఐఎన్‌టియూసి అధ్యక్షులు డా.జి సంజీవరెడ్డి ఆదేశానుసారం ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో ఐఎన్‌టియూసి అనుబంధ అంగన్‌వాడి వర్కర్స్, మిషన్ భగీరథ, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ నాయకులు మంత్రి సీతక్కను కలసి సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఆమె స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. మిషన్‌భగీరథ కార్మికుల రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరగా ఆమె వెంటనే స్పందించి దీనిపై నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించగా పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్,అంగన్‌వాడి టీచర్స్‌కు రెండు లక్షలు, మిగతా 2లో

# వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ.... పరిష్కారం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



***నల్గొండ జిల్లా బ్యూరో***

వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె (74) మంది దివ్యాంగుల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తులలో గతంలో జారీచేసిన సదరం సర్టిఫికెట్లను ప్రీ అసెస్మెంట్ చేయించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోగా, వయోవృద్ధులు తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, తల్లిదండ్రులను చూసే విధంగా ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వులు మిగతా 2లో

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీ

హాలియా, మేజర్‌న్యూస్ : పదో తరగతి పరీక్షలలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. హాలియా మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని ఎంఈఓ, చీఫ్ సూపరింటెండెంట్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ స్థానిక పోలీసులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని, పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మిర్యాలగూడ డిఎస్పీ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.





# అనాధలకు స్వీట్స్, పండ్లు పంపిణీ



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ ఆశ్రమంలో మొగలాయి గ్రామానికి చెందిన సింగిరెడ్డి మోహన్ కుమార్ రెడ్డి, వాచేపల్లి భవ్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన అనంతరం అనాధల దీవెనలు ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచే పల్లి జ్యోతి పాల్గొన్నారు.

### కిసాన్ నగర్, అర్బన్ కాలనీ రైల్వే అండర్ పాస్ వద్ద

# స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

### – సీపీఐ డిమాండ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భువనగిరి పురపాలక సంఘం కమిషనర్ జి.రామలింగంకి మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ.అశోక్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ నుండి అర్బన్ కాలనీ, హుస్సేనాబాద్ బస్వాపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి రైల్వే అండర్పాస్ దగ్గర నాలుగు దిక్కులు వెళ్లే రహదారి కలదని, స్పీడు బ్రేకర్లు లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుచున్నవని, ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగినవి అని ఇదే దారిలో సివిల్ సప్లై మరియు వ్యవసాయ మార్కెట్ యార్డు ఉన్నందున పెద్ద వాహనాలు కూడా వెలుచున్నవని, అతివేగం కారణంగా చాలా ప్రమాదాలు జరిగినాయని, వెంటనే రైల్వే అండర్పాస్ ప్రాంతంలో స్పీడు బ్రేకర్లు వేసి ప్రమాదాలు నివారించాలని, అలాగే అర్బన్ కాలనీ రైల్వే విశ్రాంత భవనం వద్ద ఉన్న రోడ్డు పైన పెద్ద గుంత ఏర్పడినదని, రాకపోకలకు వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, వెంటనే ఆ గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయవలసిందిగా పురపాలక సంఘం కమిషనర్‌ను కోరారు. అందుకు వారు వెంటనే సానుకూలంగా స్పందించి ఇట్టి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మెమోరాండం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్థాపుల అభిలాష్, సిపిఐ నాయకులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, గుండెబోయిన స్వామి, బద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్‌లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్‌ని పరిశీలించారు. కుల ధ్రువీకరణ, ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి. కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క హామీ

(మొదటిపేజీ తరువాయి)

ఆయాలకు లక్ష రూపాయలు చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేస్తుందన్నారు. కార్మికుల యొక్క సమస్య సానుకూలంగా స్పందించడం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని నాగన్నగౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి అనుబంధ సంఘాల నాయకులు తలారి రాములు, దయాకర్‌గౌడ్, అన్నపూర్ణ, శ్రీదేవి, బొలుగూరి రవికుమార్, చల్లా వెంకటేశ్వర్లు, సద్దిరాజు వేమన్న, నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ఐఎన్‌టియూసి నాయకులు బిజ్జాల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, అనంతరాములు, బాలకృష్ణ, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ.... పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)


అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కొంతమంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వారికి సమయం పడుతుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. దివ్యాంగులు తప్పనిసరిగా ప్రతినెలా పింఛన్ తీసుకోవాలని, 3 నెలలకు మించి పెన్షన్ తీసుకునేందుకు రాకపోతే పెన్షన్ ఆగిపోతుందని, పెన్షన్ పొందుతున్న వ్యక్తి జీవించి ఉన్నట్లు నిర్ధారణ అవసరమని, అందువల్ల తప్పనిసరిగా పెన్షన్ తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు దరఖాస్తు పై స్పెషల్ గ్రీవెన్స్ అని రాస్తే త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. ఆర్డీవోలు కిందిస్థాయిలో తహసిల్దార్ కు సైతం అలాంటి ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణికి హాజరయ్యారు.

# మిస్ వరల్డ్ పోటీలు...

(మొదటిపేజీ తరువాయి)

వారికి గద్వాల, పోచంపల్లి వంటి చీరల ప్రాముఖ్యత, తెలంగాణ టూరిజం, చేతి వృత్తులు, కలంకారీలు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఎమ్.డి జిల్లా కలెక్టర్, ఎస్పీ, పర్యాటక శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో బుద్ధవనం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. మే 7 నుండి 31 వరకు హైదరాబాదులో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని, మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం లో నిర్వహించే కార్యక్రమాలతో పాటు ధ్యానంలో పాల్గొనేందుకు ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారు రానున్నట్లు తెలిపారు. సుమారు 140 దేశాల నుంచి 140 మంది ప్రపంచ సుందరి పోటీలలో పోటీదారులు పాల్గొంటున్నారని, ఆసియా ఖండం నుంచి సుమారు 30 మంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా వీరు ధ్యానంలో పాల్గొనే నిమిత్తం 140 మంది లేదా ఆసియా ఖండానికి చెందిన 30 మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులతో కోరారు. మే 12 న వీరు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయ విహార్ చేరుకొని బుద్ధవనాన్ని సందర్శిస్తారని, బుద్ధ వనంలో బుద్ధ చరితవనం సందర్శన తర్వాత బుద్ధ స్తూపాన్ని సందర్శించి అక్కడ ధ్యానం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని, కళాకారులతో స్వాగత కార్యక్రమం, డ్రోన్ షో వంటివి ఏర్పాటు చేయాలని, ఆరోజు అటవీ శాఖ ద్వారా బుద్ధ వనంలో మరింత పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు ఏర్పాటు చేయాలని చెప్పారు. బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారందరికీ అవసరమైన రాత్రి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, ఇందుకు సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు. బుద్ధవనం మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనరేటర్, ఏసీలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ పర్యాటకాన్ని తెలిపే విధంగా వీడియో షో ఏర్పాటు చేయాలని, డ్రోన్ షో ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొని ఇక్కడికి వచ్చే వారందరికీ అవసరమైన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం తరఫున చేస్తామని, వారికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పిస్తామని, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఇంచార్జ్ గా ఉంటారని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీదారులందరికి పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని, ఆరోజు బుద్ధ వనం వచ్చే వారికి పాసులను జారీ చేయడంతో పాటు, పోలీస్ సెక్యూరిటీని, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎండి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు బుద్ధ చరిత వనం, బోటింగ్ పాయింట్, నాగార్జునసాగర్ డ్యాం, తదితరాలను సందర్శించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఏఎస్పి మౌనిక, బుద్ధ వనం ఓఎస్డి సుబాన్ రెడ్డి, పురావస్తు శాఖ కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి, పర్యాటకశాఖ జనరల్ మేనేజర్లు సూర్య ప్రకాష్, ఇబ్రహీం, పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారి సంగీత ఇతర శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# విద్యుత్ ఘాతానికి గురై రెండు దూడలు రెండు గొర్రెలు మృతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో విద్యుత్ ఘాతంతో రెండు లేగ దూడలు రెండు గొర్రెలు ప్రమాద వశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన మండలంలోని మాందాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాందాపురం గ్రామానికి చెందిన ఆవుల రామ్మూర్తి వ్యవసాయ రైతు రోజు మాదిరిగా పశువుల పాకలో కట్టేసి ఇంటికి వచ్చాడు. తెల్లవారుజామున వెళ్లేసరికి విద్యుత్ ఘాతానికి గురై రెండు లేగ దూడలు రెండు గొర్రెలు మృతి చెందాయి వాటి విలువ సుమారు 50వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

# స్వేరోస్ అధ్యక్షుడిగా మోహన్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలకేంద్రంలో స్థానిక పబ్లిక్ స్కూల్ ఆవరణంలో స్వేరోస్ మునగాల మండల నూతన కమిటీఎన్నిక స్వేరోస్ జిల్లా ప్రధానకార్యదర్శి చడపంగు నాగార్జున, సమక్షంలో శనివారం నిర్వహించడం జరిగింది. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సారోద్యంలో, స్వేరోస్ నెట్వర్క్‌లో పని చేయుటకు సూర్యాపేటజిల్లా మునగాల మండల నూతనకమిటీ ఎన్నికల్లో మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన నూతన అధ్యక్షులుగా గద్దల మోహన్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మునగాల మండల ఉపాధ్యక్షులుగా : ఇంటూరి హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శిగా, దేవరంగుల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా, బాలేబోయిన నాగేష్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు, శ్రీను, దైద సురేందర్, లంజపల్లి కోటయ్య, మీరు ఈరి వెంకన్న పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

### – డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న సామజిక వేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, డా. ర్యాకల శ్రీనివాస్ మృతుడు కుటుంబం ఇంటికి వెళ్లి పరమా ర్శించి 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, రాంపల్లి మల్లేష్, వరివంటి కృష్ణ, ఓరిగంటి నాగరాజు, కృష్ణ, గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.



# 68 కోట్ల బడ్జెట్‌తో గీత కార్మికుల సంక్షేమం ఎలా చేపడుతారు ?

**- బొలగాని జయరాములు**



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు, మాత్రమే ప్రకటించారని, వీటితో గీత కార్మికుల అభివృద్ధి, వారి సంక్షేమం ఎలా జరుగుతుందని, ప్రభుత్వాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ప్రశ్నించారు. ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేసారు. గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారు, ప్రమాదాలను ఎలా నివారిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం కోసం. వృత్తిలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు రావాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలకు ఏడు కోట్ల రూపాయలను విడుదల చేయడం కోసం. ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వడం కోసం తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్‌కు కనీసం 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ. మండల అధ్యక్షుడు రంగా సత్యనారాయణ. మండల ఉపాధ్యక్షులు పంజాల నరసయ్య. సారా ఐలయ్య. జిల్లా నాయకులు తాళ్లపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయండి




మునగాల, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం పిలుపు మేరకు ఈ నెల 25న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ వద్ద జరుగు మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం జిపి కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌కు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగు మహా ధర్నాకు పోవుటకు పర్మిషన్ లెటర్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సమావేశం జరుగుతున్న సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో జిపి జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల అధ్యక్షులు ఎల్.నాగార్జున, ఎం.వెంకన్న పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 24వ తేదీన సూర్యాపేటలో జరిగే జిల్లా సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటే శ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనరల్ బాడీ సమావేశానికి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, మండవ వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మీసాల వెంకటేశ్వర్లు, మామిడి నర్సయ్య పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువవికాసం ప్రారంభించడం హర్షణీయమని పంతంగి మాజీ గ్రామశాఖ అధ్యక్షులు బోయ వెంకట్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది స్వయం ఉపాధి పొందేందుకు రూ.6 లక్షల కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 4 లక్షల రుణం మంజూరు చేసి 60 నుండి 80 శాతం సబ్సీడి ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# మాజీ ప్రధాని అటల్‌బీహార్ వాజ్‌పేయి కృషి చిరస్మరణీయం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్: భారతదేశాన్ని ఉన్నత శిఖరాలు చేర్చడంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ అటల్ బీహార్ వాజ్‌పేయి కృషి చిరస్మీరణయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని హైవే 9 హోటల్‌లో భారతరత్న అటల్ బీహార్ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వన్ నేషన్, వన్ ఎలక్షన్ కార్యశాలను బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పనఐలయ్య యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయి ప్రధాని ఉన్న సమయంలో దేశానికి ఎన్నో సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్,రాష్ట్ర , జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి,చినుకని మల్లేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శులు ఆలే చిరంజీవి, బత్తుల జంగయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ఉడుగు యాదయ్య, కాసుల వెంకటేశం, చంద్ర శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మంచినీటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి



దామరచర్ల,మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో మంచినీటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివోకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో ఇప్పటికే మంచినీటి సమస్య మొదలైందని, ఎంపిడివో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించాలన్నారు. గ్రామాలలో ఉన్న చేతి పంపులకు వెంటనే మరమ్మత్తులు చేయించి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మిషన్‌భగీరథ నీరు అన్ని గ్రామాలలో రెండు పూటల వచ్చే విధంగా ఆర్‌డబ్ల్యుస్ శాఖ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా గ్రామాలలో 24 గంటల విద్యుత్‌ను అంతరాయం లేకుండా ప్రభుత్వయంత్రాంగం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయానంద్, పాపానాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్,ఖాజా మొహిద్దిన్,సుభాని పాల్గొన్నారు.

# గిడ్డంగులలో ధాన్యం నిల్వపై రైతులకు అవగాహన



గరిడేపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి కెవికె నందు గిడ్డంగులలో ధాన్యం నిల్వలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరక్టర్ మరియదాస్ పొలంలో ఎలుకల యజమాన్యం గురించి రైతులకు వివరించారు. అనంతరం కెవికె సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ మాట్లాడుతూ రైతులు గిడ్డింపులలో ధాన్యం నిల్వ చేసుకోవడం వలన ఆహార ధాన్యాలను కాపాడుకోవడంతో పాటు లాభాలు పొందవచ్చన్నారు. ధాన్యం నిల్వపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతూ వేర్ హౌసింగ్ గోదాముల్లో ధాన్యాన్ని నిల్వ చేసుకోవడం వలన ధాన్యానికి రుణం తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాధురి, రైతులు పాల్గొన్నారు.

# దాడికి యత్నించిన ఇసుక అక్రమదారులపై చర్యలు తీసుకోవాలి

వేములపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రావులపెంట గ్రామంలోని పాలేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు పట్టుకున్నారన్న సమాచారంతో ఘటన జరిగిన ప్రదేశంలో ఫోటోలు తీస్తుండగా ఇద్దరు వ్యక్తులు దాడికి యత్నించారని మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టులు రాము, నాగయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు ఇద్దరు కలసి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న ప్రదేశంలో ట్రాక్టర్ ఫోటోలు తీస్తుండగా ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడటం జరిగిందన్నారు. వారు ట్రాక్టర్‌తో తొక్కి చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఖాకీలు మమ్ముల్ని ఏం చేయరు మీరేం చేస్తారని దుర్భాషలాడుతూ మీ అంతూ చూస్తామని హెచ్చరించారని, అకారణంగా మాపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇప్పటికే వారి వల్ల మాకు ప్రాణ హాని ఉందని, ప్రాణహాని నుండి విముక్తి కలిగించి రక్షించాలని ఈ సందర్భంగా వారు పోలీసులను వేడుకున్నారు.

# మృతుడి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం

## కునూర్ సాయికుమార్ గౌడ్, ప్రముఖ పారిశ్రామికవేత్త



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని భోగారం గ్రామానికి చెందిన మేడి యాదయ్య ఇటీవల అకాల మృతి చెందారు ఆయన మృతికి చింతిస్తూ సాహూదయంతో స్పందిస్తూ బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కునూర్ సాయికుమార్ గౌడ్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కూనూరు సాయి కుమార్ గౌడ్ మృతుని కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూనూరు గోపాల్, జి ఎస్ యాదవ్, భోగ సహదేవ్, అంతటి మల్లేష్, కునూర్ రాజు, బిఎన్ యాదవ్, బద్దుల మహేష్, జెల్ల శీను, రత్నం, నరసింహ, మేడి సాయిబాబా, మేడి శంకరయ్య, మేడి కృష్ణ, రాంబాబు, మేడి నరసింహ, మేడి రమేష్, మేడి హరి పాల్గొన్నారు.

# అంధకారంలో మాల్ మార్కెట్

## భారీ వర్షంతో చల్లబడ్డ వాతావరణం

## ఊపిరి పీల్చుకున్న ప్రజలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ మార్కెట్లో సాయంత్రం భారీ వర్షం కురవడంతో మార్కెట్ మొత్తం జలమయం అయింది. డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వర్షము పడడంతో పాటు, కరెంటు లేకపోవడంతో వ్యాపారస్తులు ప్రజలు ఇబ్బంది పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ కలగజేసుకొని అసంపూర్తిగా మిగిలిన మాల్ మార్కెట్‌లోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాలని వ్యాపారస్తులు ప్రజలు కోరారు. అదేవిధంగా వ్యాపారస్తులు ఏర్పాటు చేసిన హోర్డింగులు, పెద్ద పెద్ద బ్యానర్లు, కట్ అవుట్లు. గ్రామపంచాయతీ వాళ్ళు వెంటనే తొలగించాలని గ్రామ ప్రజలు కోరారు. గాలివాన, భారీ వర్షంతో మాల్ మార్కెటు అతలాకుతం అయింది. త్రుటిలో ప్రమాదం తప్పినట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# కళ్ల అద్దాల పంపిణీ

చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీలో ఫిబ్రవరి 23 తేదీన చండూరు మున్సిపాలిటీ ప్రజలకు రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష జరిపి కళ్లజోళ్లు రాసిన వాళ్లకు ఈరోజు మున్సిపాలిటీ ఆఫీసు పక్కన గెస్ట్ హౌస్(రహదారి బంగళ) దగ్గర చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, కారింగు రాముర్తి, గండూరి జనార్ధన్, భూతరాజు దశరథ, కల్లెట్ల మారయ్య, మాసకృష్ణ, ఇరిగి వెంకటేశం, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, నల్ల సత్యనారాయణ, జులూరు వెంకటేశం, రాజేంద్ర ప్రసాద్, జవిద్, ఖాళీల్, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయి

## దొంగరి గోవర్ధన్, తిరుమల ప్రగడ కిషన్ రావు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : హిందూ ముస్లింల మత సామరస్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొందరి గోవర్ధన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావులు అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్ రెడ్డి ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఎంతో నిష్టతో నెలంతా దీక్షలు చేస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదర భావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో విశ్వశాంతికి ఆ అల్లాహ్ ను ప్రార్థించడం జరుగుతుందని, పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కులాలకు మతాల ఐక్యతకు రంజాన్ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సిద్ధిక్ భాష. గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనూక్. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, అజం, జానీ, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు హాలియలో జరిగే సభను విజయవంతం చేద్దాం



చండూర్, మేజర్‌న్యూస్ : బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణ కేంద్రంలో జరుగు కాన్షిరాం 91వ జయంతి సభ కార్యక్రమం కరపత్రాన్ని చండూరు పట్టణ కేంద్రాల్లో ఆవిష్కరిస్తూ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా నాయకులు నేరెళ్ల లింగయ్య పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఇరిగి శంకర్, ప్రధాన కార్యదర్శ దామెర శ్రీశైలం, ఉపాధ్యక్షులు పొట్టిపాక సుమన్, కార్యవర్గ సభ్యులు మహేష్, గాదేపాక రాజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం వ్యాన్‌లో

# 10వ తరగతి పరీక్షలకు గురుకుల పాఠశాల విద్యార్థులు

చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల పరిధిలోని అక్షర పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ గురుకుల బాలుర పదవ తరగతి విద్యార్థులకు చిలుకూరు జడ్పీహెచ్‌ఎస్ గ్లోబస్ పాఠశాల సెంటర్లు పడ్డాయి గ్లోబస్ పాఠశాల ఐదు కిలోమీటర్లు ఉండగా చిలుకూరు ఉన్నత పాఠశాల మూడు కిలోమీటర్లు ఉంది విద్యార్థులను డీసీఎంలో తీసుకుని వస్తున్నారు విద్యార్థులు ఎండ వేడిమి తట్టుకోలేక పోతున్నామని డీసీఎంలో కూర్చునే పరిస్థితి లేక అంతా నిలబడే వస్తున్నామని డీసీఎం బదులుగా బస్సులు సౌకర్యం కల్పించినట్లయితే బాగుండేదని విద్యార్థులు వాపోతున్నారు.

# కళాకారుని కుటుంబానికి పల్లెర్ల చేయూత



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త, సామాజిక సేవకులు పల్లెర్ల వెంకన్నగుప్తా శనివారం సురభి కళాకారుని కుటుంబానికి చేయూతనిచ్చారు. నార్కట్‌పల్లికి చెందిన విజయభారతి వ్యవస్థాపకులు (సురభి కళాకారులు) వనారుసు దామోదర్ రావు ఇటీవల మృతి చెందిన విషయం స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రు గౌడ్ ద్వారా తెలిసుకొన్న పల్లెర్ల వెంకన్న రామలింగేశ్వర ఆలయ ఆవరణలో కళాకారుని కుటుంబ సభ్యులు నిరంజన్, ఉపేందర్, సురేష్‌లకు క్వింటాలు బియ్యం, రూ.5 వేలు నగదు అందచేశారు. తమకు సాయం అందజేసిన దాత వెంకన్నకు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, దేవినేని అరవింద రాయుడు, గుండు శ్రీను, ఉయ్యాల అంజయ్య, పాలోజు శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిశీలిస్తున్న కాంగ్రెస్ అభివృద్ధి కమిటీ సభ్యులు





వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీ 12వ వార్డులో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యేతో మాట్లాడి కాలనీలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని సహదేవ్, బత్తిని సత్యనారాయణ, కాసుల వెంకన్న, గౌడ్ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఐటిపాముల రవీంద్ర, పల్లెర్ల రాజు, మాజీ వార్డు సభ్యులు యాదగిరి, మల్లేశం, నరసింహ కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్న స్థానిక సంస్థలు నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మోసం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# అభివృద్ధి ఫలాలు అన్ని కూడా ప్రజలకు అందే విధంగా ఉంటాయి

## జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల స్థాయి కార్యాశాల శనివారం యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో మండల కన్వీనర్ శారాజి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా పాల్గొని దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలను వివరించి ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల భారతదేశానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. దేశంలో అన్ని ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల ఎన్నికల వ్యయం అనేది భారీగా తగ్గుతుందని, దాంతోపాటు దేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అభివృద్ధి ఫలాలు అన్ని కూడా ప్రజలకు అందే విధంగా ఉంటుందని, దేశ శ్రేయస్సు కోసం ఎలాంటి నిర్ణయాలు అయినా స్వేచ్ఛగా తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు దొంతు భరత్, మండల ప్రధాన కార్యదర్శి కర్రే శ్రీకాంత్, గజం సంతోష్, మండల ఉపాధ్యక్షులు కట్కం మనోహర్, డాక్టర్ ప్రవీణ్, ఏలూరు సత్యనారాయణ, మండల నాయకులు రాజు, చంద్రశేఖర్, గోపగాని ప్రసాద్, గుండా నర్సింలు, రమేష్, బూత్ అధ్యక్షులు నల్ల పోశెట్టి, ఏలూరు శ్యామ్, గోవర్ధన్, బాల్ చారి, శేఖర్, శ్రీశైలం, విజయ, భాను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

## అభినందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్‌లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శ్రీ లక్ష్మీ చందన తల్లిదండ్రులు వెలుగు చంద్రశేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, రామిని రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్‌లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : రాజీవ్ యువ వికాస పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేక ప్రమోద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త పథకాన్ని ప్రారంభించడం హర్షణీయం అన్నారు.సుమారు 6000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని మార్చి 17న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించారన్నారు. ఈ పథకం కింద సుమారు 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువకులకు ఈ పథకం కింద నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనున్నదని అన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగ యువకులు ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తీసుకున్న లోన్ మొత్తాన్ని బట్టి 60 నుండి 80% వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు.నిరుద్యోగుల కోసం సీఎం రేవంత్ రెడ్డి పథకాన్ని తెచ్చినందుకు నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటా

## - పంగరెక్క స్వామి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపాలిటీ పరిదిలోని జంఖన్నగుడెంలో, సీతానగర్‌లో మోరీలు అస్థావస్థముగా ఉండి, గడ్డి పిచ్చిమొక్కలు పెరిగి,మోరిలు జాము అయి ప్రజలకు ఇబ్బంది కరముగా ఉంటె మున్సపల్ సిబ్బంధితో శుభ్రం చేపించి మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించిన మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం లో ఉన్న లేకున్న వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటానన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన సబితా గోపాల్, సానిటర్ ఇన్స్‌పెక్టర్ రజిత, జవాన్ నర్సింగరావు, మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గుంజలూరు కాంగ్రెస్ నాయకులు



చివ్వేంల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గుంజలూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ ఆధ్వర్యంలో శనివారం వైట్ హౌస్ నందు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షుడు ధరవత్ వీరన్న నాయక్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపి బొకే ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరవత్ వీరన్న నాయక్, సీనియర్ నాయకులు, కొనకంచి మల్లయ్య, బొల్లికొండ కోటయ్య, వీరబోయిన వెంకటేశ్వర్లు, మొలుగూరి వెంకన్న,మాజీ వార్డ్ మెంబర్స్ బొల్లికొండ సైదులు, ఐతరాజు రామ్మళ్ళు,ఎక్కటి శ్యామ్, దొనకొండ మహేష్, పెదపోలు వీరయ్య గౌడ్, వీరబోయిన అశోక్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు కోరారు. శనివారం కోదాడ పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 100 మంది పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, ముత్తువరపు రామారావు, లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌వి నాయకుల అరెస్ట్



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అక్రమ అరెస్టులతో ప్రజా పాలనలను కొనసాగించలేరని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి శనివారం పిలుపునివ్వడంతో పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ అడుగడుగున అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, సంవత్సరానికి 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి 12 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినారని, విద్యార్ధులకు 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తా చెప్పి ప్రభుత్వం చేసిందన్నారు. విద్యార్ధులకు స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ రమావత్ అశోక్, నందిపాటి మహేష్ ఉన్నారు.

***తిరుమలగిరి :*** భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులు ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో తిరుమలగిరి మండలంలోని బిఆర్ఎస్‌వి నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కారుపోతుల నరేష్, పత్తెపురం త్రిశూల్, జగన్, సోమేష్, విష్ణు, అర్జున్, శోభన్, బాబు, సందీప్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలి



మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ : ఈ నెల 23వ తేదీన దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని చింతపల్లి జిపిరెడ్డి గార్డెన్ వర్మాల రోడ్డులో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా 15వ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో నాయకులు, రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం రైతుల సమస్యల పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలు నడిపిన చరిత్ర ఆల్ ఇండియా కిసాన్ సభకు ఉందన్నారు.దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేపడుతూ రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం రైతు సంఘం పోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని డబ్ల్యూటీవోలో తాకట్టు పెట్టడం జరిగిందన్నారు. వ్యవసాయరంగ సమస్యల పరిష్కారం కొరకు స్వామినాథన్ సిఫారసులు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందన్నారు. రైతాంగం నకిలీ విత్తనాలు, పురుగు మందులతో మోసపోయి అప్పుల పాలు కావడం జరుగుతుందన్నారు. రైతాంగ సమస్యలపై జిల్లా మహాసహభ లో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటామన్నారు. మహాసభలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, ఎమ్మెల్సీ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జని యాదగిరిరావు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

# జలగమే జగతికి ప్రాణదారం



చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని సక్సెస్ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చినుకని యువరాజు మాట్లాడుతూ జలమే జగతికి జీవనాధారం, జలమే ప్రగతికి మూలాధారమన్నారు. నీరు లేనిదే సమస్త జవకోటికి మనుగడలేదన్నారు. పాఠశాల విద్యార్థులచే నీటి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణంరాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్‌పై బ్రిడ్జిలు వెంటనే నిర్మించాలి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః నార్కెట్‌పల్లి అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహింమచారు. ఈ సందర్భంగా వారు బైపాస్‌లోని జంక్షన్ వద్ద నుండి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛంధంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినిదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిఏవోకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్‌రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని దీని వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. ప్రమాదాల అరికట్టేందుకు ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తామని గత ఆరునెలల క్రితం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భూమి పూజ చేయించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరకు భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన రొడ్డ మధు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా నాయకులు శాగ చంద్రశేఖర్‌రెడ్డి మృతుని భార్య మమతకు రూ.15 వేల ఆర్థిక సహాయం శనివారం అందచేశారు. కార్యక్రమంలో చినుకని మల్లేష్, పాలకూరి జంగయ్య, అంతటి వేణు, బోయ యాదయ్య, తూర్పింటి రవి, యాదయ్య, వెంకటేష్,శేఖర్, సాయి, వంశీ పాల్గొన్నారు.

# రూ. 80 వేలతో దేవాలయానికి ఇత్తడి తొడుగు సమర్పణ



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలోని గర్భాలయంలో ధర్వాజకి రూ.80 వేల విలువ చేసే ఇత్తడి తొడుగులను గ్రామానికి చెందిన మంత్రిప్రగత నరసింహరావు జ్ఞాపకార్థం వారి మనువడు, మనవరాలు దేశ్‌ముఖ్ లక్ష్మి నరసిహారావు నాగలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు దేశ్‌ముఖ్ నారాయణ రావు దివ్యజోత్యిలు ఇత్తడి తొడుగులను దేవాలయానికి సమర్పించడం జరిగింది.

# సిపిఎం నాయకుల అరెస్ట్

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : అసంఘటిత కార్మికుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ శనివారం పట్టణంలో సిఐటియూ ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ మండల కన్వీనర్ రామ్మూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్‌లు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం, వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లేందుకు శుక్రవారం చేపట్టిన ఛలో హైదరాబాద్ ఇందిరాపార్కులో జరిగే మహాధర్నాకు బయలుదేరిన కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెల్ఫేర్ బోర్డులోని నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌ల నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గుంజ రవీందర్, సైదా, సత్యం, రామారావు, నరేష్, శివ,శ్రీను, నరసింహా, కార్మికులు పాల్గొన్నారు.

***తిరుమలగిరి :*** మండలంలోని సిపిఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కడెం లింగయ్య మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం నాయకులను అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సిపిఎం పార్టీ ఏలాంటి ఆందోళన కార్యక్రమాలు చేయకుండా కేవలం ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకపోవడం కోసమే ప్రయత్నం చేస్తున్న మమ్ములను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. సిపిఎం నాయకులను ప్రతిరోజు అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడారి లింగయ్య, సిఐటియు మండల అధ్యక్షులు పానుగంటి శ్రీను, సిఐటియు మండల నాయకులు దాసరి ప్రకాశం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పడమటిరెడ్డి నాగేష్, సిపిఎం పార్టీ నాయకులు మూల యాకయ్య పాల్గొన్నారు.

***గరిడేపల్లి :*** ఈ నెల 21న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న అసంఘటిత కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిఐటియూ నాయకులు షేక్ యాకూబ్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జంజనం కోటేశ్వరరావు, తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం,సుధాకర్, శ్రీనివాస్, కోటేశ్వరరావు,మల్లు వెంకన్న, ఉపేందర్, నరహరి పాల్గొన్నారు.

***చిలుకూరు :*** ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో యువజన విద్యార్థి సంఘాల నాయకుల క్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టు అయిన వారిలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, ఏఐవైఎఫ్ చిలుకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు అనంతుల రాము, కడారు మధు, జిల్లా వ్యవసాయ శాఖ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు, బేతవోలు సిపిఐ గ్రామ కార్యదర్శి పోరడ్ల మట్టయ్య, బేతవోలు గ్రామ కార్యదర్శి పిల్లి వీరమల్లయ్యలు ఉన్నారు.

# విద్యార్థులు భయాందోళనకు గురికావద్దు

వేములపల్లి,మేజర్‌న్యూస్ః పది పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి భయాందోనకు గురికావద్దని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పది పరీక్షల కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు మానసికంగా, ధైర్యంగా ఉండి పది పరీక్షలు ప్రశాంతంగా వ్రాయాలన్నారు. మండల వ్యాప్తంగా 10 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడు రామన్నపేటకు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

## ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ప్రజా చైతన్య పాదయత్ర

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్ హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని సూచించారు.

సూర్య


# స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించాలి

## - బొలగాని జయరాములు




భువనగిరి, మేజర్‌న్యూస్ : మోట కొండూరు పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటికలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించి దాని చుట్టూ ప్రహారి గోడను నిర్మించి,అట్టి ప్రదేశంలో మొత్తం మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు, మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు డిమాండ్. సిపిఎం పార్టీ మోటకొండూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా నిర్మించి కనీస సౌకర్యాలు అసంపూర్తిగా ఉన్న స్మశాన వాటికను సందర్శించి పలు సమస్యలు గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా బొలగాని జయ రాములు, కొల్లూరి ఆంజనేయులు సంయుక్తంగా పాల్గొని మాట్లాడుతూ పెద్దవాగు దగ్గర, మోటకొండూరు పట్టణ కేంద్రంలో పేరుకే స్మశాన వాటిక నిర్మించారని, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దాని చుట్టూ ప్రహారి గోడ నిర్మించడంలో, అక్కడ ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించడలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, ప్రభుత్వాన్ని విమర్శించారు. చుట్టుముట్టు గ్రామాల స్మశాన వాటికలు, వైకుంఠధామాలు, ప్రకృతి వనాలతో ఎంతో అభివృద్ధి చెందాయని, మండల కేంద్రంలో ఉన్న వైకుంఠ ధామం అభివృద్ధి మాత్రం కుంటుపడిందని, గ్రామంలో ఏ వర్గం వారు మరణించిన వారి బంధుమిత్రులకు,గ్రామంలో ఉన్న ప్రజలకు ఇబ్బందిగా ఉన్నదని, కనీసం అక్కడ నిర్మించిన రూములలో కరెంటు సౌకర్యం లేదని, రూం పైన వాటర్ ట్యాంకు నిర్మించి వాటర్ సౌకర్యం కల్పించాలని, అక్కడ ఎలాంటి సమస్యలు ఉండకూడదని తక్షణమే దీనిపై మండల ప్రభుత్వ అధికారులు వెంటనే స్మశాన వాటికను సందర్శించి సమస్యల పై అధ్యయనం చేసి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మోటకొండూరు పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకు అనిల్, మండల నాయకులు బందెల పోచయ్య, వంగపెల్లి సాయిలు, భువనగిరి యాదయ్య, కొల్లూరు లక్ష్మయ్య, బోట్ల తిరుమల, జంగవెల్లి శ్రీను, మామిడాల కనకయ్య వడ్డెబోయిన స్వామి నరసింహ గోపాల్, చీరాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు.శనివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ప్రజా సంస్థలను విస్మరించి పాలిస్తున్న పాలకులు గ్రామాలలో స్పెషల్ అధికారుల పాలనతో గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడ ప్రజలను వెంటాడుతు న్నాయని విమర్శించారు. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీల పదవి కాలం ముగిసి సంవత్సరం గడుస్తున్న గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో గ్రామ కార్యదర్శిలు కనీస వసతులను ఏర్పాటు చేయకపోవడంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. గ్రామాలలో సంవత్సరాల తరబడి రేషన్ కార్డ్, పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ కోసం పథకం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు కట్ట లింగస్వామి, మిర్యాల భరత్ మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, దొండ వెంకన్న, గోసుకొండ రాములు, కల్వలపల్లి గ్రామ కార్యదర్శి వంటేపాక అయోధ్య తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్‌కి పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన.

## లారీ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించాలని

# కలెక్టర్‌కు వినతిపత్రం అందచేత



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : లారీ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం హుజూర్‌నగర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంఘ నాయకులతో కలసి శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను కలసి వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# టెన్త్ పేపర్ లీకేజీ పై దర్యాప్తు ముమ్మరం

## ఉన్నతాధికారులు సీరియస్...

## సిఎస్, డివోలు విధుల నుండి తొలగింపు

## ఇన్విజిలేటర్ సస్పెండ్

## లీకేజీకి సహకరించిన విద్యార్థిని డిబార్

నల్గొండ, మేజర్‌న్యూస్ : నకిరేకల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగిన పది పరీక్షలలో తెలుగు పరీక్ష పత్రం లీకేజీకి సంబంధించి నకిరేకల్ మండల విద్యాధికారి ఎం.నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో భాగంగా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిండెంట్ గోపాల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డిలను పరీక్షా కేంద్రం విధుల నుండి తొలగించగా ఇన్విజిలేటర్ సుధారాణిని సస్పెండ్ చేశారు. పరీక్షా కేంద్రం నుండి ప్రశ్నాపత్రం లీకేజీకి సహకరించిన విద్యార్థినిని డిబార్ చేశారు. లీకేజీ వెనక ఎవరెవరు హస్తాలున్నాయన్న విషయంపై దర్యాప్తు కొనసాగుతుంది. దీనికి సంబంధించి సుమారు 15 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.